డాక్టర్. కె. కరుణకుమారి

అనకాపల్లి,
1-2-88

ప్రియమైన అరుంధతీ, నా ఆరంజోతీ,

బాగున్నావా? చాన్నాళ్ళకు వుత్తరం రాస్తున్నాను. రోజూ రాద్దామని అనుకుంటూనే అశ్రద్ధ చేశాను. నిన్ను కలవాలనీ, కబుర్లు కలబోసుకోవాలనీ చాలా అనిపిస్తోంది. నీతో చెప్పాల్సిన విశేషాలు చాలా వున్నాయి మరి.

నా జీవితానికి వెలుగు చూపించిన మీ నాన్నగారి కన్నా వేరొక దేవుడు లేడు నాకు. చదువు మీది నా కోరికను ఆయన అర్థం చేసుకొని మీ యింట్లో పని మనిషిగా వున్న మా అమ్మను వొప్పించి నన్ను స్కూల్లో చేర్పించారు. ఆనాటి సుక్కిని స్కూల్లో చేర్పిస్తూ తర్జనిగా నామకరణం చేశారాయన. హరిజన హాస్టల్లో యిబ్బందులు పడినా తిండి కోసం అంతకు ముందు జీవితంలో మేము చేసిన పోరాటానికి మించినవి కావవి. హరిజనుల పిల్లను కాబట్టి కొంత, నాకున్న చదువు మీది శ్రద్ధ మూలంగా కొంత, నాకు ప్రతి నెలా స్కాలర్‌షిప్ వచ్చేలా కూడా మీ నాన్నగారే దారి చూపించారు.

ఆయన తడబడుతున్న నా అడుగులకు బాట చూపించారు. మరి నువ్వు, నన్నూ నా బతుకునూ తీర్చి దిద్దావు. సాంఘికంగానూ ఆర్థికంగానూ మన మధ్య నిలచిన తరగతులనూ, అడ్డు తెరలనూ మటుమాయం చేశావు. మన స్కూలు జీవితం! ఆ తర్వాత కాలేజీ జీవితం! నాకు ప్రాణ స్నేహితురాలివి అయ్యావు. అంతేకాదు. 'ఏమే' అని పిలవగలిగినంత దగ్గరి స్నేహం మన మధ్య పెనవేసుకుపోయింది. నాకు అందుబాటులో లేని ఎన్నో విషయాలను నీ ద్వారా తెలుసుకున్నాను. మనం ఇంటర్ చదివే రోజుల్లోనే కదూ! మీ నాన్నగారి లైబ్రరీలోని పుస్తకాలన్నీ తెచ్చి యిద్దరం కలిసి చదువుకునే నాళ్ళం గుర్తుందా? ఉన్నవ వారి "మాలపల్లి" చదువుతూ వుంటే మా కులమింటి ఆడబడుచు అరుంధతి, ఆ నవలలోని ఆరంజోతివి నువ్వేనని చాలా సార్లు అనుకునే దాన్ని. తరతరాలుగా మా బడుగు బతుకులు ఎలా దోచబడ్డాయో ఆ నవల చదువుతుంటే నాకర్థమయింది. 'తక్కెళ్ళ జగ్గడి' పాత్ర నాకెంతో నచ్చింది. అతని అన్న సంగదాసు నడిచే గాంధీగారి మార్గం కన్నా ఆ తక్కెళ్ళ జగ్గడి మార్గమే సరయినదని ఎన్నోసార్లు అనుకున్నాను. అతనికి సరైన చదువు వుండి, రాజకీయాల పట్ల మరింత విశ్లేషణ వుండి వుంటే ఎంత బాగుండును అని ఎన్నోసార్లు అనుకునేదాన్ని.

ఆ రోజుల్లోనే కదూ మనం కుటుంబరావుగారి కథలూ, రచనలూ చదివాం? ఆయన రాసిన "నీకేం కావాలి" నవలికలోని కస్తూరి నన్ను రోజుల తరబడి ఏడ్చేలా వెంటాడింది. మనం ఆవిడ పాత్ర చిత్రణను గురించి చర్చించుకున్నాం ఎన్నోసార్లు. ఎంతో వెకిలిగా కనపడే కస్తూరి అనబడే వేశ్యలో ఎంత గొప్ప మనసు! ఎంత స్వచ్ఛమైన ప్రేమించే హృదయం! ఆవిడను ఎంత బాగా చిత్రించారు కొ.కు. అడవి బాపిరాజు, రావిశాస్త్రి, చలం, విశ్వనాథ సత్యనారాయణ లాంటి నవల రచయితలవే కాక "కవితా కాళింది"లో కూడా స్వేచ్ఛగా వొకా విహారం చేశాం మనం. శ్రీశ్రీ, తిలక్, విశ్వనాథ, కరుణశ్రీ యింకా ఎన్నో ఎన్నో చదువుకున్నాం. పంచుకున్నాం. అరుంధతీ, నీ స్నేహమే లేకపోతే నేనీ నన్నీ చదవగలిగేదాన్నా? ఆనాటి మన స్నేహం జరా మరణాలు లేకుండా పుస్తకాలు, పాటలు, ఇతర లలిత కళలను గురించిన చర్చలూ! అలాగే జీవితాంతం గడిచి పోతే ఎంత బాగుండును అని చాలాసార్లు అనుకుంటూ వుంటాను. నీ స్నేహమే, నీతో మాట్లాడమే వొక ఎడ్యుకేషన్ అరుంధతీ!

నన్ను, నా కులాన్ని, నా నలుపు చర్మాన్ని "మాల కాకి" అంటూ మన స్కూలు పిల్లలు ఎగతాళి చేస్తూ అవమానిస్తుంటే గిలగిలలాడిపోయేదానివి నువ్వు. మా యింటికి వచ్చి మా అమ్మ పెట్టిన గంజి మెతుకుల్లో ఉల్లిపాయ, పచ్చిమిరపకాయ నంజుకుంటూ పరమాన్నంలా తినేదానివి. మన స్కూలు, కాలేజీల జీవితంలో మన క్లాస్‌మేట్స్ నన్నేడిపిస్తుంటే వాళ్ళతో పోట్లాడే దానివి. అరుంధతీ, మా కులంలో పుట్టిన వాళ్ళకు కన్నీళ్ళు రావడం కూడా చాలా కష్టం. ఎందుకంటే అవి ఎన్నో తరాలుగా ప్రవంచి చివరకు యింకిపోయాయి. "నేనంటే నీకెందుకే యింత ప్రేమ" అని నేనడిగితే కోపం నటించి నేను ఏదో వొక పాట పాడే వరకూవూరుకునే దానివి కాదు. ఈ వుత్తరం రాస్తూ నీ కిష్టమైన పాటలు ఘాట్టిగా పాడేస్తున్నాను. మరి నీకు వినిపించవద్దూ. నీకు కావాల్సిన పాటలు ఏకరవు పెట్టనా? బాలసరస్వతి పాడిన "ఆ తోటలో వొకటి ఆరాధనాలయము..." టంగుటూరి సూర్యకుమారి పాడిన "ఉదయమ్మాయెను. స్వేచ్ఛాభారత ఉదయమ్మాయెనోవో ..." పుటపుల శివయ్యగారి 'పల్నాటి చరిత్ర', కరుణశ్రీ గారి "అద్వైతమూర్తి" ... చాల్లే లిస్టు మరీ పెద్దదవుతుంది.

అసలు విషయం మొదలెడుతున్నాను. చదువు. ఈ మధ్య అంటే సుమారు మూడు నెలల క్రితం వొకా వొక పత్రికలో మాట్రిమోనియల్ కాలమ్ చూశాను. ఎవరో రామారావట. వొక తమాషా ప్రకటన యిచ్చాడు. అతనికి వివాహం చేసుకోవాలని కోరిక వుందట. ఆ ఆదర్శంలో కులాంతరం అనే పట్టింపు కూడా వుందట. హరిజనుల అమ్మాయిని చేసుకోవాలని తహ తహలాడుతున్నాడు. అతను బి.ఎ. తప్పాడట. ప్రస్తుతం అది పూర్తిచేసి, వుద్యోగం సంపాదించుకునే ప్రయత్నంలో వున్నాడట. ప్రస్తుతం తనకీ వుద్యోగం లేదు కనక ఉద్యోగం వున్న అమ్మాయి అయితే బాగుంటుంది అనుకుంటున్నాడట. సమ సమాజస్థాపన అతని ధ్యేయం అట. పెళ్ళికూతురు తనకన్నా పెద్దదైనా పర్వాలేదట. తన పెళ్ళి విషయంలో తనకు పూర్తి స్వాతంత్ర్యం వుందట. అందుకని అతని తలిదండ్రులు అడ్డుపడే సమస్యే లేదట.

ఈ ప్రకటన నన్ను ఆకర్షించింది. జీవితం పట్ల యిన్ని ఆదర్శాలున్న యువకుడు భర్తగా దొరకడం అదృష్టం కాదూ! ఆ పెళ్ళికూతుర్ని నేనే ఎందుకు కాకూడదు, అని అనిపించింది. రెండురోజులు ఆలోచించి ఏమైతే అవుతుందని అతని కొక వుత్తరం రాసి పడేశాను, నా బయోడేటా తెలియజేస్తూ. మూడో రోజునే అతని నుండి జవాబు వచ్చింది. కొంతకాలం పాటు వొకరినొకరు అర్థం చేసుకునేందుకు వుత్తరాలు రాసు కుందామని సూచించాడు. అతని సలహా నాకూ

శ్రీ కొండపల్లి సీతారామయ్య, కోటేశ్వరమ్మల కుమార్తె అయిన డాక్టర్ కరుణ కుమారి ఈ నెల 3వ తేదీన విజయవాడలో గుండెపోటువల్ల మృతి చెందారు. భర్త డాక్టర్ కావూరి రమేష్ బాబుతో కలిసి ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖలో ఎనిమిదేళ్ళపాటు పనిచేసిన కాలంలో ప్రవాసాంధ్రుల సాహితీ సాంస్కృతిక వికాసం కోసం గణనీయమైన సేవచేసి, మరణించే సమయానికి ఆమె విజయవాడ తంతి-తపాలా శాఖ వైద్యశాలలో పనిచేసేవారు.

స్థానిక దినపత్రికలో కొంతకాలంపాటు ఒక వైద్య సలహా శీర్షికను నిర్వహించడమేకాక, కథలూ, కవితలూ రచించారు. విప్లవోద్యమాలకు తోడ్పాటునిచ్చిన ఆమె మరణానికి కొద్ది రోజులు ముందు రాసుకున్న ఈ కథను 'ఆంధ్రజ్యోతి' పాఠకులకు అందజేస్తున్నాము.

విశాఖపట్టణం,
8-2-88

నా తర్జనీ,

నీ వుత్తరం అందింది. చదివాక ఎగిరి గంతు వెయ్యలేదు గానీ ఆలోచనలో పడ్డాను. రెండు రోజులు పూర్తిగా పరధ్యానంలో గడిపాను. రామారావు ప్రకటన నాకు వింతగా అనిపించింది. ఆదర్శాలు వుండడం మంచిదే. వాటిని ఆచరణలో పెట్టటం మంచి మనిషి చేసే పని. అలాకాక నేనొక ఆదర్శ పురుషుణ్ణి అంటూ పత్రికా ప్రకటన చెయ్యడం నాలో చాలా అనుమానాలను రేకెత్తించింది.

అసలు ఈ మ్యాట్రిమోనియల్ కాలమ్స్ అంటేనే నాకు రోత. న్యూస్ పేపర్ల ద్వారా పరిచయాలు చేసుకొని పెళ్ళిళ్ళు చేసుకోవడం అంటే జీవితాన్ని లాటరీకి పణంగా పెట్టడం లాంటిది. ఇన్నేళ్ళ జీవితంలో అతనికి, తనకు నచ్చిన పిల్ల దొరకలేదా? పోనీ దొరకలేదనే అనుకుందాం. కులాంతరం, అందులోనూ హరిజనుల, వుద్యోగం చేసే పిల్ల కావాలా భార్యగా! పని కట్టుకొని కులాంతరం అని రాయడంలోనే అతనికి తన కులం మీద వున్న ప్రేమ బోధపడడం లేదూ? మా చుట్టాల్లో ఒకాయన ఆదర్శం పేరుతో తన కొడుక్కి హరిజనుల పిల్లను చేశాడు. తను ఆ పిల్లను వుద్ధరించానన్న సత్యాన్ని ఆయన బతికున్నన్నాళ్ళూ రోజుకు వందసార్లు గుర్తు తెచ్చుకునేవాడు. తండ్రి చనిపోయాక ఆ పిల్ల భర్త ఆ సత్కార్యాన్ని చేబట్టాడు. ఆ పిల్ల ఎంతటి మనస్తాపం అనుభవించి వుంటుందో వూహించు. తన కులంలోని మనిషినే చేసుకొని వుంటే యింతటి మానసిక వేదనకు గురయ్యేది కాదేమో, ఒకవేళ మీ పెళ్ళంటూ జరిగితే మా చుట్టం లాగే నిన్ను వేధిస్తాడేమో ఆ రామారావని నా భయం.

"తర్జని" అని నాన్న నీకు పేరెందుకు పెట్టారో తెలుసా? "తస్మాత్ జాగ్రత్త" అంటూ అవతలి వాళ్ళను చూపుడు వేలితో హెచ్చరించడానికి. నీ పేరును సార్థకం చేసుకో.

నేను రాసినవన్నీ కేవలం నా భయాలే కావచ్చు. ఏదయినా సరే. నీవు అతనితో అప్పుడే అంత దగ్గరితనం పెంచుకోకు. నీ ఫోటో అతనికి పంపు. వీలయినంత త్వరగా మీరు కలుసుకోండి. ఉత్తరాల్లో కాకుండా మీరు కలుసుకొని మాట్లాడుకుంటే ఒకళ్ళనొకళ్ళు మరింత బాగా అర్థం చేసుకొనే అవకాశం ఎక్కువగా వుంటుంది కదా. అందుకని అతన్ని వెంటనే రమ్మనమని వుత్తరం రాయి.

నీ వుత్తరం కోసం ఎదురుచూస్తూ వుంటాను. రేడియోలో "పడిపేయకే గాలి పడిపేయ బోకే..." అనే పాట వస్తోంది. అందుకని ఇప్పటికి ఈ వుత్తరం యిక ఆపుతాను. మరి పాట వినొద్దూ!

ప్రేమతో
నీ
అరుంధతి
(కాదు ఆరంజోతి)

నచ్చింది. నా అభిరుచులు, నా అభిమాన రచయితలూ కవులూ కళాకారులూ, ఇవేకాక నా ప్రపంచం అంతా అతని ముందు పరిచాను. అతనికి చిరంజీవి సినిమాలంటే యిష్టమట! నాకు సినిమాలన్నా, అందులోనూ ఇప్పుడు వచ్చే కమర్షియల్ సినిమాలన్నా ఎంత వ్యతిరేకతో నీకు తెలుసు. ఆ సంగతే నిర్మొహమాటంగా అతనికి రాశాను. నొచ్చుకున్నాడో యేమో. ఆ తర్వాత సినిమాల మాట ఎత్తలేదు. ఇంగ్లీషు గానీ, తెలుగు గానీ సాహిత్యంతో అతనికి ఏ మాత్రం పరిచయం లేదు. తిలక్ 'తపాలా బంట్రోతు' కవితను గురించి నేను రాస్తే, "ఫ్రీడమ్ ఫైటర్ బాలగంగాధర్ తిలక్‌గారు రాశారా" అని అడిగాడు. నేను పడీపడీ నవ్వుకున్నాను ఆ రోజంతా.

ఏమైనా అందరి అభిరుచులూ వొకే మాదిరిగా వుండాలని రూలేమీ లేదు కదా అని నాకు నేను సర్ది చెప్పుకున్నాను. నీకీ వుత్తరం రాస్తూ వుండగా దగ్గర్నుండి వుత్తరం, ఫోటో కూడా పంపాడు.

నొక్కుల జుట్టు మీసం కూడా పెంచాడు. కళ్ళు కూడా పెద్దవే సుమా. ఆదర్శాలతో పాటు చక్కని రూపు కూడా వుండడం నా అదృష్టం. అప్పుడే "రామూ" అని పిలుస్తున్నానని ఆశ్చర్యపోతున్నావా? ఈ కొద్ది రోజుల్లోనే నా కతను చాలా ఆత్మీయుడైపోయాడు. క్రమక్రమంగా నేను కరిగిపోతున్నాను. అతని మీద ఆశలు పెంచుకుంటున్నాను. త్వరపడుతున్నానని అంటావా? ఏమో భవిష్యత్తే చెపుతుంది తీర్పు.

నా కంఠం, అతని అందం కలిసి మాకు పిల్లలు పుడితే వాళ్ళు నాలాగా సమాజంలో అవమానింపబడరు కదా? అలా కాక అతని కంఠం, నా అందం వస్తే ... నవ్వకే బాబు బెర్నార్డ్ షా జోక్ నాకూ గుర్తొచ్చింది.

నా ఫోటో పంపమని రాశాడు. చేజిక్కిన స్వర్గం మంచులాగా కరిగిపోతుందని భయం వేస్తోంది. అందుకే ఇప్పుడప్పుడే ఫోటో పంపదలుచుకోలేదు. ఉత్తరాలు యించుమించుగా మా పెళ్ళి అయిపోయిందన్న టోన్‌లోనే రాస్తున్నాడు. తనకంటే నాలుగైదేళ్ళు పెద్దదైన, ఈ అనకాపల్లి మాలపిల్లను అతను నిజంగా చేసుకుంటాడా? అతను బి.ఎ. ఫెయిలయ్యాడు. నిరుద్యోగి. నేను డబల్ ఎమ్.ఎ.ని, ఒక మంచి కాలేజీలో లెక్చరర్‌ని నెలకు రెండు వేల సంపాదన వున్నది. నిజానికి నాకేం తక్కువ? చర్మ సౌందర్యమే ముఖ్యమా? మిగతా ఏ విలువలకు పెళ్ళి అనే బాంధవ్యంలో స్థానం లేదా?

ఏమిటేమిటో రాస్తున్నాను. నాలోని అనుమానాలు, ఆనందం ముప్పేటగా అల్లుకొని, పెనవేసుకొని నన్ను వుక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మనస్సు నేసే తుళ్ళింతల మధ్య పులకరించిపోతూ నీకు వుత్తరం రాయడం యిప్పటి వరకూ వాయిదా వేశాను.

మా కులం పేరుతో మమ్మల్ని అవమానిస్తూ, నా రూపాన్ని ఎగతాళి చేస్తూవుంటే అప్పట్లో నేను ఆత్మన్యూనతలో కుంగిపోయేదాన్ని. ఆనాటి నా చిన్నారి జీవితంలో నువ్వూ మీ నాన్నగారూ ప్రవేశించి వుండకపోతే నేను మా పల్లెలోనే వుండి మా అమ్మ, అమ్మమ్మ, నాయనమ్మల లాగానే రెక్కల కష్టం చేస్తూ కూడా యజమానుల బూతులు వింటూ తలదించుకొని సహించాల్సి వచ్చేది. కానీ యిప్పుడు! నాకా పిరికితనం లేదు. భవిష్యత్తుకేసి ఆశగా, ఆబగా ఎదురుచూడడం నీ ద్వారా, నీ స్నేహం ద్వారా నాకు అబ్బాయి.

ఆరంజోతీ వొకసారి రాకూడదు. నీతో చెప్పడానికి బోలెడు కబుర్లున్నాయి. నువ్వెప్పుడు వస్తావో రాయి. నీ కోసం కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురుచూస్తూ వుంటాను. వుంటానిక -

— ప్రేమతో
నీ తర్జని

రామచంద్రపురం
15-2-88

డియర్ ప్రకాశం,

నీకీ మధ్య వుత్తరాలు రాసి చాలా రోజులయింది కదూ? ఈ మధ్య చాలా విశేషాలు జరిగాయి. స్నేహితుడివిగా గదా. అందుకే వున్న విషయం వున్నట్టుగా నీకు రాయాలనిపించింది.

నేను బి.ఎ. తప్పిన సంగతి ఇది వరలో రాశాను కదా. మళ్ళీ రాస్తానంటే మా నాన్న పసేమిరా అంటూ వొప్పుకోలేదు. గొడ్లను కాస్తూ వ్యవసాయం చెయ్యమంటున్నాడు. ఇంత బతుకూ బతికి ఇంటెనక చావ వన్నట్టు అయింది నా గతి. మా మేనమామ కూతుర్ని నేను చేసుకోవాలంట. అది తెచ్చే కట్నంలో వొక్క కానీ నా చేతిలో పెట్టడంట. అంటే బతికినంతకాలం మా నాన్న దగ్గర సిగరెట్లకు కూడా అడుక్కుంటూ కాలం గడపాలన్న మాట. నా ఇంటర్‌మీడియెట్ చదువుకు ఏ వుద్యోగం రాదని నీకూ తెలుసు. ఇట్లా యీ విషయాల మీద మధన పడుతూ వుండగా నా బుర్రలో వొక వెలుగు వెలిగింది. ఒక పురుగు తొలిచింది.

నిమిషాల మీద మాస్టర్ ప్లాన్ తయారయింది. ఒకా వొక పేరుగన్న పత్రికలో మాట్రిమోనియల్ కాలమ్‌లో వొక ప్రకటన యిచ్చాను. నీ బోటివాడి సలహా తీసుకునే యిచ్చానా ప్రకటన. నువ్వేదో సమసమాజం అంటూ వుంటావు కదా. ఆ మాటేదో బాగానే వున్నట్లనిపించి అది కూడా ప్రకటనలో జోడించాను. ప్రకటన సూక్ష్మంగా యిది. "ఆదర్శ వివాహం చేసుకోవాలని అనుకుంటున్నాను. కట్నం అక్కర్లేదు. కులాంతర వివాహాన్ని, అందునా హరిజన యువతిని చేసుకోవాలని నా కోరిక. సమసమాజం నా ధ్యేయం. ప్రస్తుతం నాకు ఉద్యోగం లేదు కాబట్టి ఉద్యోగస్తురాలైతే మరింత శ్రేష్ఠం."

ఇట్లా ప్రకటన యివ్వడం మూలంగా తక్కువ కులంలో పుట్టి, ఉద్యోగం కూడా చేస్తున్న పిల్లయితే ఉభయ తారకంగా వుంటుంది. ఆమెను నేను ఉద్ధరించానన్న భావంతో నన్ను నెత్తిన పెట్టుకుంటుంది. అదే మా మేనమామ కూతురైతే అదే నా నెత్తికెక్కుతుంది. అదీకాక హరిజనుల పిల్లయితే మాకు పుట్టబోయే పిల్లలకు కూడా స్కూల్లో, కాలేజీల్లో, ఉద్యోగాల్లో రిజర్వేషన్ వుంటుంది. అది యింకో లాభం. ఇవన్నీ ఆలోచించే ఆ ప్రకటన యిచ్చాను.

వొక పిట్టవలలో పడింది. పేరు తర్జని. అనకాపల్లిలో లెక్చరర్‌గా పని చేస్తున్నది. సుమారు మూడు నెలలుగా ఇద్దరం ఉత్తరాలు రాసుకుంటున్నాం. తను నన్ను తన మనిషిగా భావించేవరకూ వచ్చింది వ్యవహారం.

అయితే ఆ అమ్మాయి రాసే ఉత్తరాలకు జవాబివ్వడం నాకు చాలా కష్టంగా వుంటున్నది. అడవి బాపిరాజుగారి "కోనంగి" చదివావా అని రాసింది. అడవి బాపిరాజు కాదు గదా గోంగూర గోవిందరాజును కూడా నేనెరగను. నువ్వూ పుస్తకాలు తెగ చదువుతావు గదా? నలుగురు గొప్ప తెలుగు రచయితల పేర్లూ, కవుల పేర్లూ, నలుగురైదుగురు ఇంగ్లీషు రచయితల పేర్లూ వాళ్ళు వాళ్ళు రాసిన పుస్తకాల పేర్లూరాయి. ఎవరో ఆర్.బాల సరస్వతి అట. ఆవిడెవరు? ఆవిడ పాటలు పాడిందట. దేశంలో లక్షా తొంభై మంది పాటలు పాడతారు. అంత వరకూ ఎందుకు! నువ్వు పాడవూ! ఆవిడ ప్రత్యేకత ఏమిటి? ఎవరో శోభానాయుడట, యామినీ కృష్ణమూర్తట, సోవాల్ మాన్‌సింగ్ అట. వీళ్ళంతా డాన్సర్లట. శోభానాయుడు టాగూర్ రాసిన 'చండాలిక'ను ఆధారంగా చేసుకొని నృత్య రూపకాన్ని తయారుచేసి ప్రదర్శన లిస్తుందట. రికార్డు డాన్సుల సంగతైతే నాకు తెలుసుగానీ, యివన్నీ నాకు తెలియవే!

అందుకని ప్రకాశం. నువ్వు నా మిత్రుడివి కాబట్టి నాకో సహాయం చేసిపెట్టు. రెండు మూడు రోజుల్లో ఆవిడను కలుసుకోవడానికి అనకాపల్లి వెళ్తున్నాను. గొప్ప రచయితలు, గొప్ప కళాకారులు, వారు రాసిన పుస్తకాలు, వారి పాటలు, ప్రదర్శనలు - వీటిని గురించి తెలియజేస్తూ ఒక వుత్తరం రాయి. నా నాలెడ్జికి ఆవిడ డంగైపోవాలి.

28-2-88

ప్రకాశం! నీకు ఫిబ్రవరి 15న రాసిన వుత్తరం సగంలో ఆగిపోయింది. 16న అనుకోకుండా అనకాపల్లి వెళ్ళి ఆవిడను కలుసుకున్నాను. అనుకున్నది వొకటి, అయినది మరొకటి. నా కథకు ముగింపు నా కర్థమైంది. కాబట్టి నీకు రాస్తున్నాను.

తర్జని అంత అనాకారి ఈ భూ ప్రపంచంలో తర్జనే గాని, మరొకరు వుండడం అసాధ్యం. నలుపులో కూడా కారు నలుపు. నన్ను చూడగానే వికసించిన ఆమె ముఖంలో కళ్ళూ, పళ్ళూ నల్లటి ముఖంలో తెల్లగా మెరుస్తూ మహా భయంకరంగా కనిపించాయి. నలుపుకు తోడు, నుదుర్లో ఒక పెద్ద మచ్చ. చిన్నప్పుడు ఏ చిన్నబిడ్డ వొప్పో వస్తే చుట్టతో కాల్చి వుంటారు. ఆమెకు నెలకు రెండు వేల ఆదాయం వుందని తెలిసినా, ఆ డబ్బు కోసం ఆమెతో వొక యింట్లో వుండటం, ఆవిడతో కాపురం చెయ్యడం, ఆవిడ సౌందర్యాన్ని కళ్ళారా చూస్తూ బతకడం చాలా కష్టమనిపించింది. అందుకని నా నిర్ణయాన్ని మార్చుకొని మా మేనమామ కూతుర్నే చేసుకుందామని నిర్ణయించుకున్నాను. ఆ కట్నం డబ్బులు మా నాన్న చేతిలో పడకుండా చేసే వుపాయం కూడా ఆలోచించాను. పెళ్ళికి ముందు నుండీ మా మామయ్యనూ, ఆయన కూతురు అలివేలునూ వైపుకు తిప్పుకున్నానంటే మా నాన్న ఏమీ చెయ్యలేడు.

నేను నోటితో చెప్పకపోయినా నా నిర్ణయాన్నీ, తాత్పర్యాన్నీ ఆమె తేలికగానే గ్రహించింది. నేను చేసుకోబోయే పెళ్ళి కూతురికి తన శుభాకాంక్షలు తెలియచెయ్యమన్నది. ఆమె ఎంత నిగ్రహించుకుందామనుకున్నా ఆమె కళ్ళలోని తడిని నేను చూశాను. రాలీ రాలని కన్నీటి బొట్టు కంటిలోనే యింకిపోయింది. క్షణం సేపు నేను గిల్టీగా ఫీలయ్యాను. వెంటనే నాకు నేను సర్ది చెప్పుకున్నాను. జాలి చూపించి నా జీవితాన్ని నరకం చేసుకోవడం నాకిష్టం లేదు. అలివేలుతోనే నా పెళ్ళి నిశ్చయమయిపోయింది. పెళ్ళికి తప్పకుండా రావాలి.

నీ

రామం

అమలాపురం
10-12-88

ఒరేయ్ రామం!

నీ పెళ్ళికి రాలేకపోయాను. మీ దంపతులిద్దరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ నేనూ పెళ్ళి చేసుకోబోతున్నానన్న విషయం రాయడానికే ఈ వుత్తరం. ఇంతకీ పెళ్ళి కూతురు ఎవరో తెలుసా? నీకు తెలిసినావిడేలే. పేరు తర్జని. ఆశ్చర్యపోతున్నావా? నీవు ఆమెను తిరస్కరించి వెళ్ళిపోయిన తర్వాత నాకు ఆవిడను చూడాలనిపించింది. నీ వుత్తరంలో నీవు ఆవిడ ప్రపంచాన్ని గురించి నీకు తెలియకుండానే చాలా రాశావు. ఆవిడ యిష్టాయిష్టాలు నాకు స్పష్టంగా అర్థం కావడమే కాదు ... అవి నావే! అంటే ఇద్దరివీ ఒకే భావాలు, ఒకే అభిరుచులు. ఆమె ఒక విజ్ఞాన సర్వస్వం, ఆమెతో కలిసి గడిపే ప్రతి క్షణమూ జీవిత సర్వస్వమే! మోసపూరితమైన నీ ప్రవర్తనతో మొగవాళ్ళ పట్లనే ఆమెకు రోత కలిగేట్టు చేయబోయిన నువ్వు ఒక విధంగా నాకు మేలు చేశావు. మనుషుల పట్ల నమ్మకం కోల్పోకుండా ఆమె మిగలడం, అంతకుమించి ఆమె నా సహచరి కావడం నువు నాకు చేసిన మేలు. ఒక్కసారి చూస్తేనే తర్జని బాహ్య రూపాన్ని అసహ్యించుకున్నావు గానీ, జన్మంతా చూసినా ఆమె అంత సౌందర్యాన్ని నువు చూడలేవు.

నిన్ను అసహ్యించుకుంటూనే, నీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్న...

నేనూ ... నా తర్జని,
అంటే ... ప్రకాశమే!

ఫోటోగ్రాఫ్ - ఆటోగ్రాఫ్

పేకరణ:
మువ్వా శ్రీనివాసరావు
క్వార్టర్ నెం: జె.ఇ/1
యన్.యస్.పి. కాలనీ,
నిమకొండ - 522 647.

ఆధునిక ఋషి స్వామి వివేకానంద